Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# సమ్మక్క సారలమ్మ జాతర – భక్తి వైశిష్ట్యం

ఆర్ రామ కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్
ఎం.ఎన్.ఆర్ టీచర్ ఎడ్యుకేషన్ కాలేజీ కూకట్ పల్లి, హైదరాబాద్.

## 1.1 ఉపోద్ఘాతం :

తెలంగాణలో తెలుగు వారు జరుపుకునే జాతరలు చాలా కనిపిస్తున్నాయి. జాతరలు, పండుగలు అనేవి ఆ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, జానపద విశ్వాసాలకు అద్దం పడతాయి. అందులో ప్రధానమైనవి మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర (ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర), నాగోబా జాతర, గొల్లగట్టు జాతర, గంగమ్మ జాతర, కురుమూర్తి జాతర, సిరసనగండ్ల జాతర, సలేశ్వరం జాతర కొండగట్టు ఆంజనేయస్వామి జాతర ముఖ్యమైనవి. తెలంగాణలో ప్రతి ఊరిలో ఏదో ఒక ఉత్సవం, జాతర, ఊరేగింపు ఎప్పుడు జరుగుతూనే ఉంటాయి. ఇవన్నీ బయట జరిగేవి, ఊరేగింపులు,జాతరలు సామూహికంగా జరుగుతాయి. 'యాత్ర' అనే శబ్దం నుండి 'జాతర' అనే పద్యం పుట్టింది. ప్రజల యొక్క జీవన విధానాలు, ఆచార్య వ్యవహారాలు, సంప్రదాయాలు, సాహిత్యం, కళలు ఇవన్నీ ఈ జాతరలో ప్రతిబింబిస్థాయి. ఇలాంటి సంస్కృతి సంబంధమైన విషయాలు ఎంతో దోహత పడుతున్నది. మొత్తంగా తెలంగాణ జాతరలు ఆ ప్రాంతంలోని జానపదుల జీవనశైలి, విశ్వాసాలు మరియు సామాజిక విలువలకు అద్దం పడతాయి.

## 1.2 ముఖ్య ఉద్దేశ్యం:

అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనితల త్యాగాలను స్మరించుకోవడం మరియు వనదేవతల ఆశీస్సులు పొందడం. 12వ శతాబ్దంలో కాకతీయ పాలకుల అన్యాయమైన పన్నుల విధానానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన తల్లి సమ్మక్క, కూతురు సారలమ్మల వీరత్వాన్ని ఈ జాతర కొనియాడుతుంది. భక్తులు తమ కోరికలు తీర్చమని అమ్మవార్లకు "బంగారం" (బెల్లం) సమర్పిస్తారు. తమ శరీర బరువుకు సమానమైన బెల్లాన్ని నైవేద్యంగా పెట్టడం ఇక్కడ ప్రధాన ఆచారం. ఇది ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర. కోయ తెగ పూజారులు తమ సంప్రదాయ పద్ధతుల్లో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తూ ఆదివాసీల ఆచారాలను కాపాడుతున్నారు. కులమతాలకు అతీతంగా కోట్ల మంది భక్తులు తరలివచ్చే ఈ వేడుకను "దక్షిణ భారత కుంభమేళా"గా పిలుస్తారు, ఇది ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుంది. ఈ జాతరలో ఎటువంటి విగ్రహాలు ఉండవు. దేవతలుగా భావించే కుంకుమ భరిణెలను గద్దెలపై ప్రతిష్టించి, అడవిని మరియు వనదేవతలను భక్తితో పూజిస్తారు. మానవ జీవనానికి పట్టుకొమ్మలయిన జాతర ప్రధానాన్ని వివరిస్తూ,మత విశ్వాసాలు, సామాజిక ఐకమత్యం, మరియు సాంస్కృతిక వారసత్వాన్ని తెలుపుతూ, యువతరానికి ప్రాచీన సంప్రదాయాపు విలువలను,అధ్యాత్మికతను, భక్తి భావనను గూర్చి తెలియజేయటమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## 1.3 కీలక పదాలు:

జాతర, ధార్మిక విశ్వాసాలు మరియు భక్తి, చారిత్రక జ్ఞాపకాలు మరియు వారసత్వం, సామాజిక ఐకమత్యం, గిరిజన సంస్కృతి, దేవతల గద్దెలు, పసుపు, కుంకుమ, కుంభ మేళ, ప్రకృతి ఆరాధన, పూనకాలు, బెల్లం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

### 1.4 విషయ వివరణ:

ప్రాచీన కాలం నుండి స్త్రీ దేవత ఆరాధన అనేది మనకు పూర్వీకుల నుండి సంక్రమించిన సంప్రదాయం. ఈ సంప్రదాయంలలో భాగంగానే శక్తి దేవతలను, మాతృ దేవలతలు ఆరాధించే పద్ధతి మొదలయినది. కొందరు మాతృదేవలతనే గ్రామ దేవతలుగా భావించి, పూజించటం కూడా నిత్య జీవితంలో చూస్తున్నాము.

### 1.4.1 జాతరల ప్రధాన లక్ష్యాలు:

**ధార్మిక విశ్వాసాలు మరియు భక్తి:** జాతరలు స్థానిక దేవతలను, ముఖ్యంగా గ్రామ దేవతలను లేదా గిరిజన దేవతలను పూజించడానికి మరియు వారి ఆశీర్వాదం పొందటానికి ముఖ్యమైన సందర్భాలు. భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు.

**చారిత్రక జ్ఞాపకాలు మరియు వారసత్వం:** మేడారం జాతర వంటివి, అన్యాయమైన పాలకులకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, గిరిజన చరిత్ర మరియు సంస్కృతిని సజీవంగా ఉంచుతాయి.

**సామాజిక ఐకమత్యం మరియు బంధుత్వం:** ఈ జాతరలు ప్రజలను, ముఖ్యంగా వివిధ ప్రాంతాలలో స్థిరపడిన బంధువులను మరియు స్నేహితులను ఒకచోట కలుపుతాయి. ఇది సామాజిక సంబంధాలను బలపరుస్తుంది మరియు సంతోషకరమైన కలయికకు అవకాశం కల్పిస్తుంది.

**గిరిజన సంస్కృతి మరియు సంప్రదాయాల పరిరక్షణ:** అనేక జాతరలు (నాగోబా జాతర వంటివి) గిరిజన ఆచారాలు, సంప్రదాయాలు మరియు జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయి మరియు వాటిని భావి తరాలకు అందించడంలో సహాయపడతాయి.

**ఒత్తిడి నుండి ఉపశమనం:** ప్రజలు తమ దైనందిన జీవితంలో ఉండే యాంత్రికత మరియు పని ఒత్తిడి నుండి విరామం పొంది, ఉల్లాసంగా గడపడానికి జాతరలు ఒక అవకాశం.

### 1.4.2 సమ్మక్క సారలమ్మ జాతర:

సమ్మక్క సారలమ్మ జాతర అనేది తెలంగాణ రాష్ట్రం లోని ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే ఒక గిరిజన జాతర. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

### 1.4.3 సమ్మక్క-సారక్కలు నేపథ్యం

నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు వేటకు వెళ్లినప్పుడు ఒక పుట్ట మీద కేరింతలు కొడుతూ కనిపించిన పాపకే సమ్మక్క అని పేరు పెట్టి పెంచుకున్నాడు. సమ్మక్క వారికి పుట్ట మీద కనిపించే సమయంలో చుట్టూ పులులూ, సింహాలూ ఆమెకు రక్షణగా నిలవడం చూసి ఆమెని దైవాంశ సంభూతురాలిగా భావించారు. కన్నీరు సైతం ఎండిన కరువులో తమకు తోడుగా నిలిచేందుకు వచ్చిన దేవతగా ఆమెను కొలుచుకునేవారు. సమ్మక్క హస్తవాసి వారి నమ్మకాన్ని తరచూ రుజువు చేసేది. ఆమె చేత్తో ఆకుపసరు ఇస్తే ఎలాంటి రోగమైనా ఇట్టే నయమైపోయేదట. ఆమెను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి పెళ్ళి చేసాడు. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు “పగిడిద్దరాజు” కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటకాల పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు, అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

### 1.4.4 జాతర విశేషాలు

జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. దేవతలు గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగి పోతారు. మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రము ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ తిరిగి యద్ద స్థానానికి తరలిస్తారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు. గిరిజన వాళ్ళే కాక అనేక మతాలకు చెందిన ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు సుమారు కోటికి పైగా జనం పాల్గొనే మహా గొప్ప జాతర, ఈ జాతర ఆసియా లోనే అతి పెద్ద జాతర.

### 1.4.5 తెలంగాణ కుంభమేళా జంపన వాగులో స్నానం చేసే భక్తులు

తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర, ఈ జాతర రెండు ఏండ్లకు ఒక సారి జరుగుతుంది, సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు, కాని 1940 తర్వాత తెలంగాణా ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు,ప్రతి సంవత్సరం అంతకు అంత జనం పెరుగుతుండడంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు. అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి. ఈ గద్దేలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణేలను తీసుకు వస్తారు.పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుండే కాకుండా మధ్య ప్రదేశ్, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాలనుండి సుమారు కోటికి పైగా భక్త జనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.

### 1.4.6 భక్తి తత్వం

సమ్మక్క-సారక్క జాతర (మేడారం జాతర) కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, అది కోట్లాది మంది భక్తుల నమ్మకం, ఆత్మగౌరవం మరియు అపారమైన భక్తి తత్వానికి ప్రతీక.

**అమ్మల పట్ల అచంచలమైన విశ్వాసం:**

మేడారం జాతరలో భక్తులు సమ్మక్క, సారక్కలను సాక్షాత్తు ఆదిశక్తి స్వరూపాలుగా కొలుస్తారు. అన్యాయాన్ని ఎదిరించి, ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన ఈ వీరవనితలను తమను కాపాడే దేవతలుగా నమ్ముతారు. భక్తులు తమ కష్టాలను అమ్మవార్లకు చెప్పుకుంటే తీరుతాయని గాఢంగా విశ్వసిస్తారు.

**బెల్లాన్ని 'బంగారం'గా అర్పించడం:**

ఈ జాతరలో ఒక విలక్షణమైన భక్తి సంప్రదాయం ఉంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (దీనిని 'బంగారం' అని పిలుస్తారు) అమ్మవార్లకు మొక్కుబడిగా సమర్పిస్తారు. ఇక్కడ బంగారం అంటే లోహం కాదు, భక్తితో ఇచ్చే తీపి ప్రసాదం. ప్రకృతి ప్రసాదించిన సంపదను దేవతకు అర్పించడం లోని అంతరార్థం ఇది.

**ప్రకృతి ఆరాధన:**

మేడారంలో విగ్రహారాధన ఉండదు. అడవిలో లభించే కుంకుమ భరిణెలు, వెదురు కర్రలనే దేవతల రూపాలుగా భావించి పూజిస్తారు. ఇది ప్రకృతిని దైవంగా భావించే గొప్ప తత్వానికి నిదర్శనం. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ద్వారా భక్తులు తమ పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు.

**కులమతాలకు అతీతమైన సమైక్యత:**

ఈ జాతరలో భక్తికి కులం, మతం, ప్రాంతం అనే అడ్డుగోడలు లేవు. గిరిజనులు, గిరిజనేతరులు అందరూ కలిసి అమ్మవారిని దర్శించుకుంటారు. లక్షలాది మంది భక్తులు చెట్ల కిందే ఉంటూ, వంట చేసుకుంటూ,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సామాన్య జీవనంతో అమ్మవారి పట్ల తమ వినయాన్ని చాటుకుంటారు.

**ఆవేశం మరియు పూనకాలు:**

జాతర సమయంలో భక్తులు పూనకాలతో ఊగిపోవడం, శివసత్తుల విన్యాసాలు భక్తి పరవశానికి పరాకాష్ట. కొమ్ము బూరల శబ్దం, డప్పుల మోతల మధ్య భక్తులు అమ్మవార్ల నామస్మరణ చేస్తూ పారవశ్యంలో మునిగిపోతారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, మేడారం జాతరలోని భక్తి తత్వం "త్యాగం, ధర్మం మరియు ప్రకృతి పట్ల ప్రేమ" మీద ఆధారపడి ఉంది.

## 1.5 ముగింపు

తెలుగు నాట జాతర సంప్రదాయం అనేది విలక్షణమైనదిగా చెప్పవచ్చు. సాంప్రదాయాలు, ఆచారాలు పాటించటమే కాకుండా, ప్రజల మధ్య ఐకమత్యం పెంపోందించేదిగా భావించవచ్చు. దూర ప్రాంతాలలో ఉండే బంధువులు సైతం జాతర సమయాలలో తప్పక హాజరు అవుతుంటారు. జాతరలు ప్రజా శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణకు, ఆత్మీయ అనురాగాలకు నిలయం. కొత్తదనం మోజులో పడి ఆచార, సంప్రదాయాలను మరుగున పడివేస్తున్న నేటి తరంలో జాతరలు మానవాళికి ఇచ్చే సందేశం.

## 1.6 ఆధార గ్రంథాలు.

1. డా. ఆర్ వి యస్ సుందరం (1983), ఆంధ్రుల జానపద విజ్ఞానం ప్రథమ ముద్రణ, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

2. డా. ద్యావనపల్లి సత్యనారాయణ (2025), తెలంగాణ గిరిజన క్షేత్రాలు – జాతరలు, తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్.

3. వికీపీడియా, తెలంగాణ జాతరలు.

4. వికీపీడియా, మేడారం జాతర.